# Awareness on Road Safety

## (19.08.2023)

The NSS Units of KBN College organized an enlightening road safety awareness program on August 19, 2023, targeting science students. Sri K. Venkateswara Rao, the Vehicle Inspector of NTR District, stressed the pivotal role awareness plays in preventing accidents on our roads. He expressed concern over the alarming rate of accidents occurring due to a lack of understanding about road safety measures. Sri Rao revealed the distressing statistic that approximately 150,000 individuals lose their lives in road accidents each year in the country, resulting in roughly 400 casualties daily. He particularly emphasized that young people are disproportionately affected by these accidents and urged them to act responsibly by adhering to road safety regulations. Sri Rao also highlighted the importance of obtaining a youth driving license for individuals above 18 years of age.

Dr. Teja, the RTA Division Medical Officer, underscored the significance of post-accident precautions, emphasizing the need for immediate hospitalization. The students were sensitized to this crucial aspect of accident response.

Dr. M. Venkateswara Rao, the College Vice Principal, cautioned students against driving without a valid license and strongly recommended the use of helmets. He pledged to educate college students on these vital safety measures.

Several other dignitaries participated in the program, including RTA SI Sri SK Trimurthulu, Hunda Company Safety Trainer Sri Durgaprasad, Junior College Incharge Principal Dr. T. Bhagyakumar, Human Rights Organization Vijayawada President Sri Akbar Pasha, NSS Officers Sri D. Pawankumar and Sri N. Sambasiva Rao, as well as faculty members Smt. V. Sailaja and Sri N. Venkateswara Rao. The program was meticulously organized by NSS Program Officer Sri V. Seshagiri Rao.







సాక్షి

# రోడ్డు భద్రతతో ప్రమాదాలకు చెక్

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** విద్యార్థులు రోడ్డు భద్రతపై చైతన్యవంతులైతే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని ఎన్టీఆర్ జిల్లా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు చెప్పారు. కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యాన శనివారం కళాశాల ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహనలేమితో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఏడాదికి రోడ్డు ప్రమాదాల కారణంగా దేశంలో లక్షా 50 వేల మంది మృత్యువాత పడుతున్నారన్నారు. రోజుకు సుమారు నాలుగు వందల మంది ప్రమాదాలతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత అధికంగా ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. 18 సంవత్సరాలు దాటిన యువత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. దీనికోసం తేలికగా ఆన్‌లైన్ ద్వారా ఎల్‌ఎల్‌ఆర్‌ను పొందవచ్చని వివరించారు. యువత అధికంగా ప్రభావితమవుతుండటంతో వారికి అవగాహన కలిగించడానికి సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఆర్‌టీఏ విభాగ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎంత సేపటిలో ఆసుపత్రికి తరలించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌టీఏ ఎస్‌ఐ ఎస్‌కే త్రిమూర్తులు, హుండా కంపెనీ సేఫ్టీ ట్రైనర్ దుర్గాప్రసాద్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.భాగ్యకుమార్, హ్యూమన్ రైట్స్ సంస్థ విజయవాడ అధ్యక్షుడు అక్బర్‌పాషా, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు

20/08/2023 | Vijayawada(Vijayawada West) | Page : 3
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# అవగాహనతో ప్రమాదాల నివారణ

చిట్టినగర్: విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకున్నప్పుడే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని ఎన్టీఆర్ జిల్లా వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఏడాదికి దేశంలో 1,50,000 మంది మృత్యువాత పడుతున్నారన్నారు. 18 ఏళ్లు దాటిన వారు డ్రైవింగ్ లైసెన్స్ తప్పక తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా ఎల్ఎల్ఆర్ పొందవచ్చని చెప్పారు. ఆర్‌టీఏ విభాగం మెడికల్ అధికారి తేజ ప్రమాదం జరిగిన అనంతరం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎంతసమయంలో ఆసుపత్రికి తరలించాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ భాగ్యకుమార్, ఆర్‌టీఏ ఎస్సై ఎస్.కె.త్రిమూర్తులు, హుండా కంపెనీ సేఫ్టీ ట్రైనర్ దుర్గాప్రసాద్, హ్యూమన్‌రైట్స్ నగర అధ్యక్షులు అక్బర్‌పాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, వేదికపై ఎస్సై త్రిమూర్తులు, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, తదితరులు

Date : 20/08/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06

ABN ఆంధ్రజ్యోతి

# రోడ్డు భద్రతపై అవగాహన



ప్రసంగిస్తున్న వెంకటేశ్వరరావు

**వన్‌టౌన్, ఆగస్టు 19:** కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా వెహికల్ ఇన్‌స్పెక్టర్ కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటించడంతో పాటు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు. ఆర్‌టీఏ విభాగ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శేషగిరిరావు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్‌టీఏ ఎస్ఐ ఎస్‌కే త్రిమూర్తులు, హోండా కంపెనీ సేఫ్టీ ట్రైనర్ దుర్గాప్రసాద్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. భాగ్యకుమార్, హ్యూమన్ రైట్స్ సంస్థ విజయవాడ అధ్యక్షుడు అక్బర్ పాషా, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డి. పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు, అధ్యాపకులు వి.శైలజ, ఎన్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై అవగాహన పెంచుకోవాలి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై అవగాహన పెంచుకున్నప్పుడు ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చిన ఎన్టీఆర్ జిల్లా వెహికల్ ఇన్‌స్పెక్టర్ కే వెంకటేశ్వరరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సును



శనివారం సాయంత్రం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రతకు సంబంధించి అవగాహనలేమితో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఏడాదికి రోడ్డు ప్రమాదాల కారణంగా దేశంలో లక్షా 50 వేల మంది మృత్యువాత పడుతున్నారన్నారు. రోజుకు సుమారు నాలుగు వందల మంది ప్రమాదాల వలన మృత్యువుకు గురవుతున్నారని వివరించారు. యువత అధికంగా ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటించటంతో పాటుగా బాధ్యతయుతంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు దాటిన యువత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. దానికి తేలికగా ఆన్‌లైన్ ద్వారా ఎల్ఎల్ఆర్‌ను పొందవచ్చని వివరించారు. యువత అధికంగా ప్రభావితమవుతుండటంతో వారిని అవగాహన పరిచేందుకు ఈ విదమైన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఆర్‌టీఏ విభాగ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తరువాత ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎంత సేపటిలో ఆసుపత్రికి తరలించాలనే అంశాలపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్ధులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. అలాగే తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. దీనిపై తమ కళాశాల విద్యార్ధులను చైతన్యపరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీఏ ఎస్ఐ ఎస్‌కే త్రిమూర్తులు, హుండా కంపెనీ సెఫ్టీ ట్రైనర్ దుర్గాప్రసాద్, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్, హుమన్ రైట్స్ సంస్థ విజయవాడ అధ్యక్షులు అక్బర్‌పాషా, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, అధ్యాపకులు వీ శైలజ, ఎన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ వీ శేషగిరిరావు కార్యక్రమాన్ని నిర్వహించారు.